# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 31 జనవరి 2025

Digital Edition




## హామీల అమలుకు కొంతఆలస్యంకావచ్చుకానీ..

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కొంత ఆలస్యం కావచ్చు కానీ.. ప్రజల్ని మాత్రం మోసం చేయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని పథకాల అమలు ఉంటుందని స్పష్టం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉద్దేశం డబ్బులు లేవని కాదని, అధికారుల వల్ల కొంత ఆలస్యం అవుతుందన్నారు. జీహెచ్ఎంసీపై ఫోకస్ చేస్తున్నామని, మేయర్ పీఠం గెలుచుకుంటామని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు.పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ%శా% 'జీహెచ్ఎంసీపై ఫోకస్ చేస్తున్నాం. మేయర్ పీఠం గెలుచుకోవాలని ప్లానింగ్ చేశాం. కేంద్రం నుండి రూపాయి నిధులు ఇవ్వలేని ఇద్దరు బీజేపీ కేంద్ర మంత్రులు ఉన్నారు. ఇవాళ జీహెచ్ఎంసీ సమావేశంకి బీజేపీ వాళ్లు బిక్షాటన చేస్తూ రావడం విడ్డూరంగా ఉంది. కుల సర్వే జరిగితే బీఆర్ఎస్, బీజేపీలు తమకు నష్టం జరుగుతుందని అనేక కుట్రలు చేశాయి. ఫిబ్రవరి 5న ఉప సంఘం కేబినెట్ నివేదిక ఇస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు కేబినెట్‌లో నిర్ణయిస్తారు' అని చెప్పారు.


## యమున నీటిని తాగే దమ్ముందా?






ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ కన్వీనర్ సవాల్ విసిరారు. ఇప్పుడే నేను మీకు ఓ మూడు బాటిళ్ల యమునా నది నీటిని పంపిస్తా.ప్రెస్ మీట్ పెట్టండి. ఆ ప్రెస్‌మీట్‌లో ఆ నీటిని తాగండి. అలా చేస్తే .మేం తప్పు చేశామని ఒప్పుకుంటామని స్పష్టం చేశారు.హర్యానా ప్రభుత్వం యమునా నధిలోకి వ్యర్థాలను వదులుతోందని క్రేజీవాల్ ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలపై స్పందించిన ఈసీ కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 11 గంటల కల్లా వివరణ ఇవ్వాలని సూచించింది. అయితే ఈసీ నిర్ణయంపై కేజ్రీవాల్ గురువారం మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశంలో ఓ మూడు బాటిళ్ల యమునా నది నీటిని ఉంచారు.

## అక్కడ నెల్సన్ మండేలా.. ఇక్కడ మందకృష్ణ





ప్రజా గొంతుక డెస్క్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గురువారం పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగని ఈటల రాజేందర్ కలిశారు.మందకృష్ణ మాదిగ లక్ష డప్పుల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణకు ఈటల శాలువ కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి అన్నం పెట్టే ప్రజలకు అండగా ఉన్న జాతి.. తన శక్తినంతా ధారపోసిన జాతి.. సంపద సృష్టించి అన్నిటికీ దూరమైన జాతి.. అణచివేతకు గురైన జాతి మాదిగ జాతి అని పేర్కొన్నారు. ఆ జాతిని పైకి తీసుకురావాలని కృతనిశ్చయంతో.. నమ్ముకున్న జాతిని, నమ్ముకున్న ఆశయాన్ని గమ్యాన్ని ముద్దాడే ముద్దాడే వరకు.. ఎన్ని నిర్బంధాలు పెట్టినా వెరవని వ్యక్తి మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఆ క్రమంలోనే భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ననలు పొందారని, భారత అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అందుకోవడం సంతోషమన్నారు. జాతి కోసం సుదీర్ఘంగా నెల్సన్ మండేలా కొట్లాడారని, ఇక్కడ మందకృష్ణ అణగారిన బిడ్డల గొంతుకయ్యారని, జాతి గౌరవం నిలబెట్టారని, ఆయన జాతికే గర్వకారణమని కొనియాడారు.






## ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ కోల్పోయింది

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే ప్రజా విశ్వాసం కోల్పోయిందన్న సంగతి ఆ పార్టీ సోషల్ మీడియా వింగ్ ల పోల్ లో వెల్లడైనందునా వెంటనే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలు జరుపాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు

## త్వరలో పెరగనున్న మద్యం ధరలు:




ప్రజా గొంతుక డెస్క్ మద్యం ప్రియులకు, ట్యాక్స్ పేయర్లకు షాకింగ్ న్యూస్. అతి త్వరలోనే.. రాబోయే ఫిబ్రవరి నెలలోనే తెలంగాణలో మద్యం ధరలు పెరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ శాఖ ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది.మద్యం ధరలు పెంచాలంటూ ప్రభుత్వానికి నివేదిక కూడా ఇచ్చింది. త్రిసభ్య కమిటీ నివేదిక ప్రకారం.. 2025, ఫిబ్రవరి నెల నుంచి మద్యం ధరలను పెంచాలనేది ఎక్సైజ్ శాఖ ప్రతిపాదన. బ్రాండెడ్ బీర్లు, బ్రాండెడ్ మద్యం, చీప్ లిక్కర్ ధరలు పెంచాలని త్రిసభ్య కమిటీ సిఫార్సు చేసింది. దీనిపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నది.

# ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి
భువనగిరి జనవరి 30 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న నాలుగు పథకాలలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే 12 వేలు రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎలాంటి షరతులు లేకుండా నిరుపేదలందరికీ ఇవ్వాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఒక పత్రిక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలలో భూమి లేని పేదలని ఉపాధి హామీ పథకంలో గత ఆర్థిక సంవత్సరంలో వరుసగా ఇరువై రోజుల పనిదినాలు చేసిన వారినే లబ్ధిదారులుగా గుర్తించడం దారుణమని అన్నారు.ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీ కేవలం 100 రూపాయలు రావడంతో రోజువారీ కనీస అవసరాలు కూడా సరిపోయే పరిస్థితి లేకపోవడంతో ఇతర కూలీ పనులకు వెళ్లడంతో అనర్హులుగా గుర్తించడం సరైంది కాదన్నారు, ఎలాంటి షరతులు లేకుండా పేదలందరికి పథకం అమలు చేయాలని ఆమె అన్నారు.

# లక్కమారి కాపు సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 30 జనవరి 2025.



చెన్నారావుపేట మండలం , ఖాదర్ పేట గ్రామంలోని లక్కమారి కాపు కుల సంఘం అధ్యక్షుల ఉపాధ్యక్షులను లక్కమారి కాపు మండల కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు లక్కమారి కాపు గ్రామ కుల పెద్దగా కూస కుమారస్వామి గారిని అధ్యక్షులుగా పెండ్లి కుమారస్వామి ఉపాధ్యక్షులు ఎరుకుల రాజకుమార్ ప్రధాన కార్యదర్శిగా కూస రవికుమార్ గార్లను ఎన్నుకొన్నారు కార్యవర్గ సభ్యులుగా కొనకటి రాజు, నవీన్ పెంతల రాజు కూస రాజు, మధు పెండ్లి కొమురెల్లి సింగిరెడ్డి సురేష్,మల్లయ్య గూడ కుమారస్వామి, రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇట్టి ఎన్నికలో లక్కమారి కాపు మండల అధ్యక్షులు కూస వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి కుల పెద్దలు కుస రాజయ్య గూడ రాజిరెడ్డి సింగిరెడ్డి ప్రతాప్ పెండ్లి ఐలయ్య కుల బంధువులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం: చిలువేరు సమ్మయ్య గౌడ్

ప్రజా గొంతుక /కేసముద్రం /జనవరి /30

గురువారం కేసముద్రం స్టేషన్ లో కాంగ్రెస్ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇటీవలే ఎన్నికైన మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అందరి సహాయ సహకారాలతో అందరినీ కలుపుకొని పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎర్రం శెట్టి అశోక్ కుమార్,తరాల వీరేష్ యాదవ్,యువజన నాయకులు రియాజ్ ఖాన్,బాసంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# రెండో విడత దళిత బంధు నిధుల విడుదలపై ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి, 30 జనవరి 2025 ( ప్రజా గొంతుక న్యూస్ ) . రెండో విడత దళిత బంధు సాధన సమితి నర్సంపేట డివిజన్ నాయకులు సాధు నర్సింగరావు,నర్మెట సాంబయ్య.






తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై అలాగే కలెక్టర్ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసిన రెండో విడత దళిత బంధు సాధన సమితిడివిజన్ నాయకులు సాదు నర్సింగరావు నర్మెట సాంబయ్య. గత 13 నెలలుగా రాష్ట్రంలో గ్రామ కార్యదర్శి మొదలు జిల్లా కలెక్టర్ ద్వారా ఎంపికైన రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులు ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపే విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి దళిత బంధు ప్రక్రియను ప్రారంభించిందని వారు తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర దళిత బంధు లబ్ధిదారులు కూడా ప్రభుత్వానికి అండగా ఉంటారని కాపాడుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతామని దయచేసి రాష్ట్రంలో రెండో విడత ద్వారా ఎంపికైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి లబ్ధిదారుడికి జిల్లాల కలెక్టర్ అకౌంట్లో ఉన్న డబ్బులను తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా వారి ఖాతాలో జమ చేయాలని నర్సింగరావు ప్రభుత్వాన్ని కోరారు త్వరలోనే దళితబంధు సాధన సమితి రాష్ట్ర నాయకత్వంతో కలిసి ముఖ్యమంత్రిని, ఉపముఖ్యమంత్రిని, మంత్రి మండలిని కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని ఈ దళిత బంధు సాధన ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, రాజకీయ పార్టీలకు,వివిధ ప్రజా సంఘాలకు మేధావులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ప్రసాదించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ మండల కమిటీ మాజీ మంత్రివర్యులు%ం%బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మరియు భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించి అనంతరం వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేరుకు తగ్గట్లుగానే 420 హామీలు ఇచ్చి , అందులో ఏ ఒక్కటి కూడా నేటి వరకు అమలు చేయలేదని ప్రజల ఆధరణ పూర్తిగా కోల్పోయిందని వాపోయారు.అదే కెసిఆర్ హాయములో రాష్ట్రములో అన్నీవర్గాలకు న్యాయం చేకురిందని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు 420 హామీలు ఇచ్చి నేటికీ 420 రోజులైన గ్రామ సభల పేరుతో కాలయాపన చేస్తుంది ఈ నిరంకుశ పాలనకు ఇకనైనా మహాత్మా గాంధీ బుద్ధి ప్రసాదించాలని నిరసనగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.కార్యక్రమములో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్. పంజా రాజు.బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు.ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోంభతిని రాము.ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కారం కన్నారావు. తడికల బుల్లేబ్బాయి.పాగా రాంప్రసాద్. కుప్పల నిరంజన్ సౌజన్య సృజన్ కట్టం కన్నారావు.అంబోజీ సతీష్ ప్రేమ్.తడికల చంద్రశేఖర్ ఆర్.ఎం.పి రాజు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం.



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం , ( ప్రజా గొంతుక న్యూస్ ) , 30 జనవరి 2025.

టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు నర్సంపేట మాజీ శాసనసభ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు , మండల కేంద్రంలో గల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని తప్పుడు మాటలతో ప్రజలు నమ్మి ఓటేస్తే నటింట ముంచిన రేవంత్ రెడ్డి సర్కార్ కు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.420 రోజుల్లో ప్రజల సమస్యలు ఏం నెరవేర్చారని ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.420 హామీల్లో ఏ హామీలను నెరవేర్చిందన్నారు.ఓటు వేసి తప్పు చేశామన్న మనో భావన ప్రజలకు కలిగిందని రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ సర్కార్ కి, రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ మురళి నాయక్. బుర్ర సుదర్శన్ గౌడ్.గుర్రం రవి.భూక్య రవీందర్.బర్రెల యాకయ్య.ముర్రి కట్టయ్య.అబాదాసి భాస్కర్.మరపల వీరస్వామి.బోడ బాలు.భూక్య బాల్ సింగ్.కన్నం సత్య.పాషా.మండల వీరస్వామి.మల్లయ్య.శ్రీను.ప్రభాకర్ లక్ష్మణ్.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహాత్మ గాంధీ కి నివాళు లు అర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్తు భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన మహాత్ముడు ప్రపంచానికి సత్యం అహింస దారి చూపిన జాతిపిత గాంధీ మహాత్ముడు. గాంధీ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యానైనా చేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్ముడు కాంగ్రెస్ పార్టీకి చెందినందుకు మాకు ఎంతో గర్వకారణం అహింసా మార్గంలో ప్రపంచాన్ని కదిలించవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని అన్నారుఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు,



# భద్రాచలం ఖ్యాతిని చాటిన క్రికెటర్ గొంగడి త్రిషకు తెల్లం అభినందన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం దేశ గౌరవాన్ని,తెలంగాణ ఖ్యాతిని భద్రాచలం స్థాయిని ప్రపంచ దేశాల్లో మార్మోగేలా చేసిన క్రికెటర్ "గొంగడి త్రిషను ఉద్దేశించి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ప్రత్యేకంగా అభినందించారు.అండర్ 19, టీబి20 మహిళల ప్రపంచకప్ లో సెంచరీ సాధించిన తొలి భారతావణిగా త్రిశ రికార్డ్ సాధించడం ఎంతోమంది మహిళలకు,మహిళా క్రికెటర్లకు ఆదర్శంగా నిలిచిందని,భద్రాద్రి రాములవారి ఆశీస్సులతో భద్రాచాలనికి ప్రపంచపటంలోనే ఓ కీర్తిని,స్ఫూర్తిని ప్రతిబింభించేలా చాటావని ప్రత్యేక అభినందనలు తెలియజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.

# మోసపూరిత 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో
బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్,సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)



:2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా ఈ రోజు మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ రోజు వరంగల్ తూర్పు లో రైల్వే స్టేషన్ సమీపంలోని గాంధీజీ విగ్రహానికి వరంగల్ తూర్పు 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మోసపూరిత కాంగ్రెస్ పాలనా పై విజ్ఞప్తి ఇవ్వడం జరిగింది.అనంతరం తుమ్మరపల్లి రమేష్ మాట్లాడుతు.....వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయకపోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు వైఫల్యాలను ఎండ కట్టాలి.మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు చేసుకున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రైతులకు 2లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు మోసపోయిన ప్రజల తరఫున మా బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణమాఫీ చేశారు.వరంగల్ తూర్పు లో మొత్తం అభివృద్ధి అనేది శూన్యం అయిపోయి మొత్తం అంధకారంతో నిండిపోయింది.జాతిపిత మహాత్మా గాంధీకి శిరస్సు వంచి వందనాలు,ఓ మహాత్మా ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించు,ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం దారి చూపించు,ఈ చేతకాన్ని కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి ప్రసాదించు.తక్షణమే ఇచ్చిన ఈ 420 హామీలను అమలు చేయకపోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంను గద్దె దించే వరకు కొట్లాడుతూనే ఉంటాం.నాలో చివరి శ్వాస వరకు పేదల పక్షాన వారికి న్యాయం జరిగే వరకు కొట్లాడుతూనే ఉంటా అని తుమ్మరపల్లి రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు బొల్లం సంజీవ,పోలేపాక భాస్కర్,మైదం వంశీ,మైదం అరవింద్,39వ డివిజన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గొర్రె చేరాలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ కప్ 2024, 2025 క్రికెట్ టోర్నమెంట్ కి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు.
తేదీ 30.1.2025 మణుగూరు మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా శాలువలతో సత్కరించి ఫిబ్రవరి మూడో తారీఖున పినపాక ప్రస్క క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టు లా కప్ 2024.25 క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే శ్రీపాయం వెంకటేశ్వర్లు గారిని ఆహ్వానించిన పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరినాకి నవీన్ గారు టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు నియోజకవర్గ అధ్యక్షులు. తరుణ్ రెడ్డి గారు మణుగూరు శివాలయ చైర్మన్ కూచిపూడి బాబు గారు మండల నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో లింగంపేట్ ఎస్సై.సుధాకర్.


కొన్ని రోజుల క్రితం. ఇదే స్టేషన్ లో. అరుణ్ కుమార్ అనే ఎస్సై. రైటర్. ఏసీబీ చిక్కారు
కామారెడ్డి /లింగంపేట. ప్రజాగొంతుక. న్యూస్ 30/01/25




లింగంపేట్ మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుధాకర్ ను ఎసిబి అధికారులు పట్టుకున్నారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లోని హనుమాన్ జంక్షన్ వద్ద 12వేల 500 ల రూపాయలు లంచం తీసుకుంటుండగా మాటువేసి బుధవారం రోజున పట్టుకున్న ఏసీబీ అధికారులు.వాహనాలు అమ్మకాలు కొనుగోలు చేసే వ్యాపారి వద్ద నుండి లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు కొనసాగుతున్న సొదాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.."

# 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దింపే వరకు పోరాడుతూనే ఉంటాం

తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ రోజు వరంగల్ తూర్పు లో రైల్వే స్టేషన్ సమీపంలోని గాంధీజీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మోసపూరిత కాంగ్రెస్ పాలనా పై విజ్ఞప్తి ఇవ్వడం జరిగింది.అనంతరం నరేందర్ మాట్లాడుతు....వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయకపోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు వైఫల్యాలను ఎండ కట్టాలి.మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు చేసుకున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు మోసపోయిన ప్రజల తరఫున మా బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణమాఫీ చేశారు.వరంగల్ తూర్పు లో కొందరు నాయకులు చిల్లర మాటలు మాట్లాడుతు నాపై బురద చల్లాలని చూస్తున వారి బాగోతం మొత్తం రెండు మూడు రోజుల్లో బయట పెడతాం.వరంగల్ తూర్పు లో మొత్తం అభివృద్ధి అనేది శూన్యం అయిపోయి మొత్తం అంధకారంతో నిండిపోయింది.జాతిపిత మహాత్మా గాంధీకి శిరస్సు వంచి వందనాలు,ఓ మహాత్మా ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించు,ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం దారి చూపించు,ఈ చేతకాన్ని కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి ప్రసాదించు.తక్షణమే ఇచ్చిన ఈ 420 హామీలను అమలు చేయకపోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ను గద్దే దించే వరకు కొట్లాడుతూనే ఉంటాం.నాలో చివరి శ్వాస వరకు పేదల పక్షాన వారికి న్యాయం జరిగే వరకు కొట్లాడుతూనే ఉంటా అని నరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్,సోషల్ మీడియా ఇంచార్జ్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ,పోలేపాక భాస్కర్,బొల్లం సంజీవ,39 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్రె చేరాలు,మైదం వంశీ,మైదం అరవింద్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

ప్రజా గొంతుక/ కేసముద్రం/ జనవరి/ 30



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళు లర్పించడం జరిగింది. గాంధీజీ అహింసా విధానాన్ని ఆచరిస్తూ వారి ఆశయాలను నెరవేర్చడానికి అందరూ కలిసి ప్రపంచంలోనే భారతదేశాన్ని శాంతియుత దేశంగా నిర్మించాలని ఈ సందర్భంగా కోరుతూ భారతదేశ స్వాతంత్రంలో వారి యొక్క ముఖ్య భూమికను రాబోయే తరాలకు తెలియజేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు దసురునాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అయ్యు ఖాన్, చింతకుంట్ల యాదగిరి, జిల్లా నాయకులు చిలువేరు సమ్మిగౌడ్, మండల ఉపాధ్యక్షులు కళ్లెం. శ్రీనివాస్ రెడ్డి , మహిళ పట్టణ అధ్యక్షురాలు ప్రభురాణి, విజేందర్ రెడ్డి, తరాల వీరేష్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రియాజ్ ఖాన్, ఎండి తాజుద్దీన్, కొండా సురేష్, తరాల సుధాకర్, బలిశెట్టి వెంకటేష్, సామల నరసయ్య, అల్లం నిరంజన్, నవాజ్, పాల్గొన్నారు

# ఎం.జీ.ఎం.హాస్పిటల్ లో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వేన్షన్ సెంటర్ లో ఉచిత గుండె వైద్య శిబిరం

డి.ఎం.అండ్.హెచ్.ఓ.డాక్టర్.సాంబశివరావు ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:




వరంగల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.బీ.సాంబశివరావు వైద్య శిబిరం గురించి ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నపిల్లలలో వచ్చు గుండె సంబంధిత వ్యాధులను (డి.ఈ.ఐ.సి)- డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ద్వారా ముందుగానే గుర్తించి వారికి సంబంధించిన గుండె పరీక్షలు గాని ఆపరేషన్ గాని మేల్కొని చేయించినచో వారి భవిష్యత్తులో మంచి బాటలు వేసిన వారమవుతామని తెలిపినారు హైదరాబాద్ అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారి ఆధ్వర్యంలో డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్లో గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. చిన్న పిల్లలు వయసు సుమారు పుట్టిన పిల్లల నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ గుండె వైద్య శిబిరం నిర్వహించినారు..ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 218 మంది పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులకు వైద్యులు పరీక్షలు చేశారు. ఇందులో చాలా మంది పిల్లలకు 2 డి కో పరీక్షలు చేశారు. వైద్య శిబిరంలో చిన్నారులకు గుండె సంబంధిత ఆపరేషన్ చేయుటకు సూచనలను అక్కడికి వచ్చిన వారికి తెలియజేశారు. వీరందరిని హైదరాబాదులోని అపోలో హాస్పిటల్ నందు ఆపరేషన్లు సాధ్యమైనంత త్వరలో నిర్వహిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డాక్టర్ సాంబమూర్తి, డాక్టర్ ఉమామహేశ్వరి డాక్టర్ శ్రీరామ్ డాక్టర్ తమాసి మేనేజర్ అభిషేక్ ,ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ మురళి , డిస్టిక్ ఇమనైజేషన్ ఆఫీసర్ (డీ.ఐ.ఓ.)డాక్టర్.ఐ.ప్రకాష్ ఎం.జీ.ఎం. ఆర్.ఎం.వో.డాక్టర్ అంబి శ్రీనివాస్ , డాక్టర్ రవీందర్ , డాక్టర్.సుమన్, డాక్టర్.శ్రీనివాస్, డాక్టర్ దుర్గాప్రసాద్, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బంది పీడియాట్రిషన్ మంజుల నాయక్, డెంటల్ సర్జన్ డాక్టర్. శ్రీ లక్ష్మి, డెంటల్ టెక్నీషియన్ నూర సంపత్ కుమార్, డైక్ మేనేజర్ మెరుగు అనిల్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ పవన్ కుమార్, సైకాలజిస్ట్ ప్రశాంత్, ఆడియాలజిస్ట్ వనజ ,ల్యాబ్ టెక్నీషియన్ మాధవి , నర్సింగ్ ఆఫీసర్ హేమ, సోషల్ వర్కర్ లావణ్య, స్పెషల్ ఎడ్యుకేటర్ రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు....

# మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా రాహుల్ విద్యాలయం ఘన నివాళ్లు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జాతిపిత స్వర్గీయ మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రాహుల్ విద్యాలయంలో ప్రధానాచార్యులు వర్మ రాజు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన తీరును,ఆయన చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు.

# విలువలతో కూడిన జీవన నైపుణ్యాలు కౌమరా విద్య

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:




పాఠశాల విద్యార్థులకు కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుసంధానం పెరిగి కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావణ్య అన్నారు. సంస్కార వికాస శిక్షణ, పేరెంట్స్ అండ్ గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ సందర్భంగా గురువారం ఓరుగల్లు గ్రామర్ ప్లాటినం కౌన్సిల్ విద్యారణ్యపురి వారిచే ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు, సృజనాత్మక విద్యను అభ్యసించడం ద్వారా సృజనాత్మక శక్తి పెంపొందించడం జరుగుతుందని అన్నారు. కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్య సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వయోవృద్ధుల సంరక్షణ విద్యార్థులను, సన్మార్గంలో ప్రేరేపించడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తద్వారా వారికి మానసిక ఉల్లాసంతో పాటు దేహదారద్యం పెంపొందుతుందని అన్నారు. తరచూ తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం ద్వారా కుటుంబ వ్యవస్థ వల్ల ప్రయోజనాలు తెలియజేయడం, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకొని వారికి అర్థమయ్యే రీతిలో తెలియచేయడం జరుగుతుందని పిల్లలు ఆ నెలలో చేసిన మంచి పనులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఎంతైనా అవసరమని అన్నారు. విద్యార్థుల మనోభావాలను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరుగుతుందని ఆమె అన్నారు గత సంవత్సరం ఎస్ ఎస్ సి విద్యార్థులు మంచి మార్కులతో 100 ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థులు 100 ఉత్తీర్ణతో పాటు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారి అభిష్టం మేరకు ఆయా రంగాల్లో శిక్షణ పొంది ఉండాలని ఆమె తెలిపారు అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోట్ బుక్స్ జిల్లా కలెక్టర్ అందజేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనంను కలెక్టర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా వెల్ఫేర్ అధికారి జయంతి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, ఎన్జీవో రామదాస్, కే. దామోదర్, యుగంధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ సునీల్ ఆధ్వర్యంలో ఘనంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 31 /భద్రాద్రి కొత్తగూడెం( ధన్బాద్)

టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని ధన్బాద్ పంచాయతీలోని ధన్బాదులో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . పలువురు ధన్బాద్ గ్రామ పెద్దలు యువ నాయకులు మహిళలు , అభిమానులు, కార్యకర్తలు ఆయన్ని నాగ సీతారాముల్ని కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పేద, అట్టడుగు వర్గాల ప్రజలు స్వావలంబన కోసం నిరంతరం అండగా ఉంటూ, ఇతరులకు సహాయపడేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో యువ నాయకుడు స్వర్ణ సునీల్, కీర్తి కుమార్, నాగేష్, బైపల్లి శంకర్ బైబిల్ సూరి నాగరాజు మహిళలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి30) సూర్యాపేట :



జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం స్వరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడంతోపాటు విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్జేడి, డీఈవో, ఎంఈవోలుగా మారి పాఠశాలకు వచ్చారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా కళ్యాణి, ఎమ్మెల్యేగా నిషిత, ఆర్జెడిగా ముస్ర, కలెక్టర్ గా ఆష్మా, డీఈవోగా ఉమేర, హెచ్ఎంగా శైలజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శిరస్సు వంచి పాదాభివందనాలు చేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. రాష్ట్ర ప్రజల,రైతుల,మహిళల, వికలాంగుల ప్రతి ఒక్కరి బాధలను మహాత్మా గాంధీకి విన్నవించుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఓ మహాత్మా ఈ అసమర్థ ప్రభుత్వానికి కళు తెరిపించు ఈ దద్దమ్మ కాంగ్రెస్కు దారి చూపించు ఈ చేతకాని సర్కార్కు బుద్ధి ప్రసాదించు ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు అని వారు కోరారు. మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి మీ ఆశయాల స్ఫూర్తిగా బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతి పదములో నడిపించాము. సబండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ %ఝ%ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అగ్రగామి రాష్ట్రంగా తీర్చిద్దాం. కానీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసుకుంటుంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతి నిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెల్లదిస్తున్నారని అన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తుంది రైతు భరోసా కింద పదిహేను వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాది పాటు ఊరించి చివరికి 6000 ఇస్తామని ఊసురుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఎరువులు విత్తనాల కోసం మళ్లీ క్యూ లైన్లు వేళా పాల లేని కరెంటు కోతలు ,వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు ఓవైపు రుణమాఫీ మోసం మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మంది పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైంది ఈ కాంగ్రెస్ సర్కార్. మరోవైపు నేతన్నలకు ఇచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికి పోతున్నాయి. మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఇస్తామని కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలిపోతున్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకు పలుకులేని సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్త పోస్తున్నారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాల హామీని జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేశారు. చివరికి బిఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకుని నీచ రాజకీయాలకు తెర తీశారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకుంటున్నారు. 420 హామీలు ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగ్గా అమలు చేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి .గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలి మాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని మోసం చేశారు. గాలి మోటర్లలో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట డిక్లరేషన్ ల పేరిట ధగా చేశారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తర్వాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదని అన్నారు. ఓవైపు రైతులను మరోవైపు మహిళలను ఇంకో వైపు వృద్ధుడు వికలాంగులను రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువతను ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురి చేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్ళు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నామని, నమ్మి ఓటేసిన పాపానికి ప్రజల గొంతు కోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము దశాబ్దాల పాటు ధగాపడ్డ తెలంగాణ బిడ్డలకు మళ్లీ అవే కష్టాలు అవే కన్నీళ్లలో చిక్కుకొని విలవిలాడుతున్న వేళ .ఈ దద్దమ్మ సర్కార్కు 42 హామీలు కొన్ని అమలు చేసే తెలివి నివ్వాలని మిమ్మల్ని సమనయంగా ప్రార్థిస్తున్నమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజ్ కురుమ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశం గౌడ్ మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు కొత్త పర్వతాలు యాదవ్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ మండల యువజన అధ్యక్షులు ఎమ్మెన్ గౌడ్ గంగాదేవి రమేష్ బాబు చెన్నగోని మహేష్ గౌడ్ మాజీ సర్పంచులు కళ్లెం శ్రీనివాసరెడ్డి భూపాల్ రెడ్డి యాట యోగానందం చాంద్ పాషా శివ గౌడ్ నర్సిరెడ్డి తొరుపునూరి బాల్రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులు ఆరాల రమేష్ యాదవ్ ను ప్రశంసించిన ఎంఈఓ

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి30) సూర్యాపేట:



గత 20 సంవత్సరాల నుంచి సూర్యాపేట లో వివిధ పాఠశాలలో ప్రైవేట్ ఉపాధ్యాయులు గా ప్రస్తుతం విద్యా భారతి హై స్కూల్ సోషల్ ఉపాధ్యాయులు గా పని చేస్తున్న సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆరాల రమేష్ యాదవ్ ని శాలిగౌరారం మండల ఎంఈఓ గురువారం ప్రశంసించారు. త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను ఎలా అధిరోహించాలో,పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలనే అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఈ మధ్య తాను చదివిన నల్లగొండ జిల్లా శాలి గౌరార%శీ% మండలంలోని పెర్క కొండారం ఉన్నత పాఠశాలలో లో తన తో పాటు స్నేహితులు సమక్షంలో విద్యార్థులకు ప్రేరణ కల్పించినందుకు ఎంతో సంతృప్తినిస్తుందని, ఈ మధ్య కాలంలో తన విద్యార్థిని సింగర్ ఝాన్సీ కి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు రావడం సంతోషంగా ఉందని, విద్యార్థులకు చేసిన సేవా కంటే గొప్పది ఏమిలేదని చెప్పారు. సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉంటూ, ప్రోత్సహిస్తూ, శాలిగౌరారం ఎంఈఓ ఎం, సైదులు, ప్రధానోపాధ్యాయులు, స్నేహితులతో గౌరవాన్ని పొందడం హర్షణీయమన్నారు.

# కూడవెల్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్రంలో దక్షణ కాశీగా విరాజిల్లుతున్న కూడవెల్లివాగు సమీపమున వెలిసిన పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామిని గురువారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించారని ప్రతీతి. అందుకే రామలింగేశ్వర క్షేత్రంగా పిలుస్తున్నారన్నారు. అనంతరం రామకోటి రామరాజును దేవాలయం వారు ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆచార్య సాకేత్ శర్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భవన్ లో మహాత్మా గాంధీ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ రాజీవ్ స్మారక కాంగ్రెస్ భవనంలో గురువారం రోజు జాతిపిత మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించిన రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, ప్రధాన కార్యదర్శి నల్ల నరసింహ చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ పదో వార్డు మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ గౌడ్ సీతారామ దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ ఐఎన్టియుసి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వర్కాల రాము సాతిరి రమేష్ ఎస్కె అమీర్ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించడం జరిగినది.




# 81.950 కిలోగ్రాముల గంజాయి పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం హైదరాబాద్ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ వారు భద్రాచలం చెక్పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించుచుండగాహుండాయ్ గ్రాండ్ ఐటెం ఆస్తా కారు రాగా అట్టి కారును తనిఖీ చేయగా అందులో 81.950 కిలోగ్రాముల ఎండు గంజాయి లభ్యమైనది,అట్టి గంజాయిని తరలిస్తున్నటువంటి కారులో ఉన్నటువంటి ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని విచారించగా అట్టి వ్యక్తుల పేర్లు మడవి నంద, తండ్రి. హిర్మా,41 సంవత్సరాలు, కోయ, కూలి,మర్లగూడ (వి). కుంట తాలూకా సుక్మా జిల్లా చతిస్గడ్. .పండగ వెంకటేశ్వర్లు, తండ్రి. నరసయ్య, 34 సంవత్సరాలు,ప్రెస్ రిపోర్టర్ , మాల,సోంపల్లి (వి). బూర్గంపాడు మండలం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పండగ రాములు,తండ్రి. నరసయ్య,46 సంవత్సరాలు,మాల,ప్రెస్ రిపోర్టర్ ,సోంపల్లి (విలేజ్), బూర్గంపాడు మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సెల్ నెంబర్ కార్ నంబర్ నంబర్ ఏ.పీ37 బి.యు 5216.హుండాయ్ గ్రాండ్10 ఆస్తా.గంజాయి 81.950 కిలోలు విలువ 20,25,000/ రూపాయలుతదుపరి విచారణ నిమిత్తం ముగ్గురు వ్యక్తులను గంజాయిని.కారును భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్కు అప్పగించినారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):





కాశిబుగ్గ శివాలయం గుడి దగ్గర నందు జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 21 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,25.వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,చాగంటి శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్,ధూపం సంపత్,జన్ను అరుణ్,జన్ను రవి,బిల్లా శ్రీకాంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరింటల్ రాజు,కోదాడ అనిల్,కరాటే ప్రభాకర్,జన్ను శ్యామ్,ఎండి అమిన్,ఎండి ఇమ్రాన్,చంద్రమౌళి,వేణు, అంజయ్య,యాదగిరి,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో సుడిగాలి పర్యటన చేసిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దూలపల్లి రోడ్డు వయా నూజివీడు సీడ్స్ నుండి ఒక కిలోమీటర్ మేర కొంపల్లి శివాలయం వరకు.. నడుచుకుంటూ వెళ్లి బాబ్రా విల్లాస్, ఆదిత్య రాయల్ పార్క్, అపర్ణ పామ్ గ్రూప్స్, సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్-3లో సుడిగాలి పర్యటన చేసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దాదాపు మూడు సంవత్సరాల నుండి ఆగిపోయిన దూలపల్లి వయా నూజివీడు సీడ్స్ నుండి కొంపల్లి శివాలయం వరకు రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు త్వరగా పూర్తయ్యేలా చూడాలని డిఈ కి ఆదేశించారు.బాబ్రా విల్లాస్, రాయల్ పార్క్, ఆదిత్య, అపర్ణ పామ్ గ్రోవ్ , సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్ 3, అవేని విల్లాస్ లో దాదాపు 1000 కుటుంబాలకు డ్రైనేజీ, రోడ్డు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి ఈ సమస్యను చేరవేసి నిధులు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానన్నారు..కాంట్రాక్టర్లను, అధికారులను పరుగులు పెట్టించి.. పని చేపిస్తానని కాలనీవాసులకు మాట ఇచ్చారు.అనంతరం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్తో మాట్లాడి.. అతి త్వరగా రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అలాగే డ్రైనేజీ, రోడ్డు ఏర్పాటు కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేపిస్తానన్నారు..సుడిగాలి పర్యటన పూర్తి చేసుకున్న అనంతరం.. పరివేక్షించిన పలు కాలనీలా సమస్యలను మున్సిపల్ కమిషనర్కు తెలిపి.. త్వరగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, జై బేరి గోపాల్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఆంజనేయులు, రామ్ గౌడ్,కృష్ణ, నాగేందర్, చందు నాయక్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ అధ్యక్షులు, వివిధ కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో నిరంతరం అందుబాటులో ఉంటాను సూర్ణగంటి అర్జున్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లోని శ్రీ మారుతి నగర్, వసంత్ విహార్ ఫేజ్-1, 2, శ్రీకృష్ణ కాలనీ, శ్రీ నిలయం కాలనీ, జనప్రియ కాలనీ ప్రాంతాల మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్,ప్రజలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు.బాలాపూర్ వార్డ్ మెంబర్, బాలాపూర్ సర్పంచిగా, ఆపై 28వ డివిజన్ కార్పొరేటర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన, గత ఐదేళ్లుగా ప్రజాసేవలో తన పాత్రను గుర్తుచేసుకుంటూ, తనను ఈ పదవులకు ఎన్నుకున్న ప్రజలందరికీ, ఓటరు మహాశయులకు, మిత్రులకు, యువకులకు, రాజకీయ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అలాగే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మద్దతుకు ప్రత్యేకంగా,మేయర్ పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మున్సిపల్ కమిషనర్, కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలతో ఎప్పుడూ పాటు ఉంటానని, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 28వ డివిజన్‌లో తన సేవలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజా సేవలో నిబద్ధతతో కొనసాగుతానని హామీ ఇచ్చారు.



# అన్నదాన కార్యక్రమంలో అద్దంకి దయాకర్,కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం రోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదీర్ రెడ్డి, అరవింద్ నాయుడు, రాములు నాయక్, ఇంద్రజిత్, సల్మాన్ రాజ్, రంగయ్య, మల్లికార్జున్, రవీందర్, తులసి దాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ విద్యార్థి సభకు బయలుదేరిన నర్సంపేట

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లు వెంటనే చెల్లించాలని ప్రైవేటు యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ధర్నా చౌక్ ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వివిధ జూనియర్, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు మరియు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఒక బస్సు, నాలుగు వాహనాలలో బయలుదేరి వెళ్లడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా కార్యదర్శులు గాదెగోని బిక్షపతి గౌడ్, చెన్నూరి రవి ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, తిమ్మంపేట మండల నాయకులు కొలిపాక సుధాకర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, యూత్ నాయకులు గోపగాని నాగరాజు, శీరంశెట్టి రాజేందర్, వేముల రాజేష్, మారపాక రమేష్, సారంగం విద్యార్థులు కాసోజు వంశీ, రావుల్కర్ శివసాయి, కొత్తపల్లి లోకేష్,వడ్నాల శివదీక్షిత్, బైరి తేజస్వీ, వరకోటి సాయిచరణ్, తండ తరుణ్ కుమార్, పోగుల సిద్ధార్థ, సిలువేరు అభినవ్, మేడిగ సిద్ధార్థ సాయి పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం నాడు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాల్వాయి వెంకటయ్య, జిల్లా నాయకురాలు కే.లీలావతి,బి.సైదమ్మ వివిధ సోదర సంఘాల నాయకులు జి.సురేష్ రెడ్డి కేతవత్ రవీందర్ నాయక్ ముక్కెర్ల యాదయ్య కడెం సోమయ్య పి.మధుసూదన్ విజయ్ కుమార్ వనం వెంకటేశ్వర్లు కందుల ఉపేందర్ అప్పయ్య వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల కాపరులకు ఇచ్చిన ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలి


/జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

గొర్ల కాపరులకు ఇచ్చిన ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం చౌటుప్పల మండల కమిటీ సమావేశం గడగోటి జంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా గడగొటి రాజు పాల్గొని మాట్లాడుతూ జిఎంపిఎస్ పోరాటాల ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు వెయ్యి మందికి ఎన్సీడీసీ ద్వారా లక్ష రూపాయల చొప్పున సహకార సంఘం ద్వారా భూములను మాటిగేజ్ చేసుకొని ఇవ్వగా ప్రస్తుతం వడ్డీతో కలిపి మూడు నాలుగు రెట్లు పెరిగాయని అన్నారు.అందుకని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్సీడీసీ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ మండల కార్యదర్శి కొండే శ్రీశైలం నాయకులు జనిగల యాదయ్య గుణమోని ఐలయ్య అరిగే బీరప్ప బాలం శంకరయ్య బాలం పవన్ నారి బాలరాజు గజ్జి పాండు తదితరులు హాజరైనారు.




# మారుమూల గ్రామానికి అడవి దున్నపోతు ఎలా వచ్చింది ?

భువనగిరి జనవరి 30 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు యం మండలం నర్సాపురం గ్రామ పరిధిలోని పీసరి వారి గూడెం గ్రామంలో గురువారం ఓ రైతుకు సంబంధించిన తోటలో అడవి దున్నపోతు కనబడడంతో ఆ రైతు గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా గ్రామస్తులు వెంటనే వచ్చి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా ప్రజలను చూసిన దున్నపోతు పరుగులు తీసింది ఫారెస్ట్ అధికారులు అడవి దున్న కోసం వెతుకుతున్నారు మారుమూల గ్రామానికి అడవి దున్న ఎలా వచ్చిందని ప్రజలు చర్చించుకోవడం చర్చ నియాంశం.అయింది

# డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు విన్నపం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో సర్వీస్ రోడ్ డ్రైనేజీ పనులు నిర్మాణం చేయడం జరిగింది సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ పాఠశాల , బాస్తి దవాఖాన, ఫైర్ సేఫ్టీ ఉన్నాయి కావున కస్తూర్బా గాంధీ పాఠశాలకు విద్యార్థిని తల్లిదండ్రులు రావడానికి ఇబ్బందికరంగా ఉంది . బస్తీదవాఖాన కు వృద్ధులు రావడానికి ఇబ్బందిగా ఉంది. అగ్గిమాపకం జరిగినప్పుడు ఫైర్ సేఫ్టీ రావడానికి ఇబ్బందికరంగా ఉంది ప్రజలకు అవసరమయ్యేటివి ఉండడం వలన ప్రజలకు ఇబ్బంది జరుగుతుంది కావున అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కారం చూపాలని ఆర్టిఐ కార్యకర్తగా విజ్ఞప్తి చేస్తున్నాను కావున అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నాను

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరో ఔదార్యం

మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నీటి మోటార్ పంపు విరాళం
హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, కళాశాల అధ్యాపక బృందం
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నీటి కొరతతో అధ్యాపకులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని గ్రామస్తులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంపు నుండి నీటిని ట్యాంకులోనికి పంపించేందుకు అవసరమైన నీటి మోటార్ పంపును కళాశాలకు విరాళంగా అందించారు.తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాత్రికేయ సమావేశం ఉండడంతో, తాను వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయారు. అందువల్ల తన అభిమాని గుట్ట రాజు ద్వారా సంపు మోటర్‌ను కళాశాలకు పంపించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, కళాశాల అధ్యాపక బృందం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ సమస్యను తెలియజేయగానే వెంటనే స్పందించిన ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో అనుమారి వెంకటయ్య, శ్యాంసుందర్, గుట్ట రాజు, అనుమారి రాజు, కావలి రవి, కావలి టిల్లు, ఆంజనేయులు, సాయి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల వసతిగృహ ఫుడ్ పాయిజన్ కారకులపై

కఠినచర్యలు తీసుకోవాలి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:






పట్టణంలోని గిరి నగర్ లో ఉన్నటువంటి గిరిజన బాలికల వసతి గృహంలో నిన్న ఫుడ్ పాయిజన్ ఆయి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్న విద్యార్థులను గురువారం ఏఐఎస్ఎఫ్, టిఆర్ వి ఎస్పీ, గిరిజన శక్తి ఆధ్వర్యంలో పరామర్శించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. బుధవారం ఫుడ్ పాయిజన్ జరిగిన ఐదుగురు విద్యార్థినిలకు కాకుండా మరొక ఇద్దరు విద్యార్థులకు కూడా గురు వారం అస్వస్థత తో ఉన్నారని, ఆ విద్యార్థులను అక్కడే హాస్టల్లోనే ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ అన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులు వేర్వేరు తరగతుల వారని,హాస్టల్ లో వేర్వేరు రూములలో ఉంటున్న వారని వారందరు కూడా ఎటువంటి బయట ఎటువంటి ఆహార పదార్థాలు తినలేదని, అలాంటి అవకాశమే లేదని, తమ తల్లిదండ్రులు తెచ్చిన ఆహార పదార్థాలను కూడా హాస్టల్లోకి తీసుకురానివ్వరని హాస్టల్లోని విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ కు తెలిపారన్నారు . కానీ సంక్షేమ అధికారులు ఈ సంఘటనను కేవలం విద్యార్థులు బయట సమోసాలు తినడం వల్ల జరిగిందని అంటున్నారని, కాని అది పూర్తిగా అవాస్తవమన్నారు.. ఈ ఫుడ్ పాయిజన్ సంఘటనకు ఎంక్వయిరీ కొచ్చిన అధికారులు మసిపూసి మారేడు కాయ చేస్తున్నారన్నారు ..ఈ ఫుడ్ పాయిజన్ సంఘటన కేవలం నిర్లక్ష్యంగా ఆహారం వండడం, పరిశుభ్రమైన ఆహారం వండకపోవడం వల్ల, నాణ్యత లేని ఆహారం పెట్టడం వల్లనే విద్యార్థులు అస్వస్థత గురయ్యారన్నారు.అంతేకాదు ఈరోజు విద్యార్థులకు వండిన ఆహారం కూడా విద్యార్థులకు చాలీచాలని మజ్జిగతో, చాలీచాలని కూరలతో హాస్టల్లో విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందని విద్యార్థినిలు ఏఐఎస్ఎఫ్ దృష్టికి తీసుకొచ్చారన్నారు.. హాస్టల్లోనే ఇంకా చాలామంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యే ప్రమాదం ఉన్నదని తక్షణమే వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందించలన్నారు.. అలానే దీనికి కారణమైన కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు.. అస్వస్థకు గురైన విద్యార్థినిలు నవనీత నైన్త్ క్లాస్, మహేశ్వరి నైన్త్ క్లాస్, కరిష్మా ఎయిత్ క్లాస్, అక్షిత ఎయిత్ క్లాస్, పూజిత సిక్స్త్ క్లాస్ తదితరుల విద్యార్థులు ఉన్నరని అన్నారు..ఈ కార్యక్రమంలో టి ఆర్ వి ఎస్ పి జిల్లా అధ్యక్షుడు చామకూరి మహేందర్, గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు రాజేష్, మహేష్ లతోపాటు హాస్టల్ విద్యార్థులు శివరాత్రి పూజత ధరావత్ ఉష వల్లపు సాత్విక రుణావత్ శ్రీజ రమావత్ దివ్యశ్రీ బాండవ శ్రావ్య అంగూద్ సరిత భానోత్ హిందూ శిరీష ఇందుమతి ధరావత్ రిషిత కొణిదెల తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు



# చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా మహాత్మా గాంధీ 77వ వర్ధంతి

గండీడ్ జనవరి 30 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది.మహాత్మా గాంధీ 1869 అక్టోబర్ 2 రోజు గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందరు లో జన్మించారు. సహాయ నిరాకరణ ఉద్యమం,సత్యాగ్రహం శాంతి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. చివరిగా 1948 జనవరి 30 రోజున చనిపోవడం జరిగింది.ఈకార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి,ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,బి. మల్లేష్,కె.వెంకటయ్య విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రజాగొంతుక న్యూస్ జనవరి 30,కొండమల్లేపల్లి

విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు,

తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఆర్ నాగేశ్వరావు గారు కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి లో జరిగిన కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ శ్రీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారు వారి సొంత నిధులతో పదవ తరగతి పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు రాబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేమన్ రెడ్డి, వెంకటయ్య, జితేందర్, సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్ రెడ్డి, కట్టె బోయిన శ్రీనివాసులు, సరస్వతి, నీరజ, శ్రీదేవి, శోభారాణి, సైదా నాయక్, బాలాజీ, నాగార్జున, గణేష్,శ్రీధర్, సువర్ణ, అశోక్ రెడ్డి,స్వాతి,శ్రీదేవి పద్మప్రియ, బాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 30:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన శివంపేట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేసిన బౌరంపేట ముత్తమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మరణించిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అంత్యక్రియల సహాయార్థం 5,000 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ బిజిలిపురం సత్తయ్య,కములయ్య గారి వెంకటేష్, లస్కర్ ఆంజనేయులు,మహమ్మద్ సోను,పెద్ద కోళ్ల బిక్షపతి, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి 11,011 వేలు విరాళం

చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం చెల్లాపూర్ గ్రామంలో నూతన గుడి నిర్మాణానికి 11,011 వేల పదకొండు రూపాయలు చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయ నిర్మాణానికి గ్రామంలోని పెద్దలు ప్రతి ఒక్కరు పూనుకొని ముందుకు వచ్చి సముచితంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందని అన్నారు.అదేవిధంగా ఈ గుడి నిర్మాణానికి ఎల్లప్పుడూ నా వంతు సహకారాలు అందిస్థానని అన్నారు.తర్వాత గ్రామ పెద్దలు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి మీ వంతు సహాయం అందించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ దుమ్ముగూడెం మండల ఇన్చార్జ్ కొప్పుల తిరుపతి పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో రేగుబల్లి నుండి నరసాపురం గ్రామం వరకు ర్యాలీ నిర్వహించి, గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల తిరుపతి మాట్లాడుతూ ప్రతి మాదిగ బిడ్డ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేసి వేల గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కనుక సాగర్, కనుక ముత్తయ్య, కనుక వెంకటరామయ్య, ఈటే వీరాజ్, బోడయ్య, సీతారత్నం, గంగమ్మ, లక్ష్మి, సావిత్రి, దుర్గమ్మ, మేడ్చల్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయానికి రాధాకృష్ణ, ఉప్పల చారిటబుల్ ట్రస్టుల నుంచి సిమెంట్ విరాళం

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లాబ్యూరో

కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయ్ తండాలో హనుమాన్ దేవాలయ అభివృద్ధికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, మరియు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మొత్తం 150 బస్తాల సిమెంట్ విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ, తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బడుగు బలహీన వర్గాలను ఆదుకోవడంతో పాటు ఆలయాల అభివృద్ధికి తోడ్పడుతున్నామని తెలిపారు.మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామిగా తన వంతు సహాయాన్ని అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ ఎంపిటిసి గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు పాండు, శంకర్, రాజు, భీమన్, మహేష్ కుమార్, నవీన్, లక్ష్మణ్, టీక్ లాల్, చందర్, మహేందర్, బాలు తదితరులు పాల్గొన్నారు.



# చింతల నాగరాజు నివాస కార్యాలయం లో గాంధీ వర్ధంతి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో చింతల్ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కార్మిక నాయకుడు చింతల నాగరాజు ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. అహింసా సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావని స్వేచ్ఛ స్వతంత్రాలు ప్రసాదించిన మన మహా నాయకుడు సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ మహాత్మా ఈ ప్రభుత్వానికిబుద్ధినిప్రసాదించు.

-420 హామీలు ఇచ్చి 420 రోజులు అయ్యిందిలి !ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం



(చిక్కిరి శ్రీకాంత్):ఇప్పటికైనా , కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించి జ్ఞానోదయంకలిగించి,ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేల మంచి బుద్ధి ప్రసాదించమని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాదులో వినతి పత్రాన్ని అందజేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిలికార్యక్రమంలో..బీఆర్ఎస్ పార్టీనాయకులు,కార్యకర్తలు రైతు సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదు..

వినాయక్ నగర్ యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డా.వినోద్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-




కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని, కుటుంబ సభ్యుల లాగా భావించాలని గురువారం పట్టణ కేంద్రంలో ఉన్న వినాయక్ నగర్ యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డా.వినోద్ మెడికల్ సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పలు కాలనీ ప్రజలు కుష్టు వ్యాధిగ్రస్తులను ప్రేమతో చికిత్స చేయాలని, వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించేలా శ్రద్ధతో చికిత్స చేయాలని సూచించారు. నా కుటుంబంలో లేదా పొరుగువారి లేదా కమ్యూనిటీలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు తెలియక పోయినాట్లయితే, కుష్టివ్యాధి కారణంగా కనిపించే అంగవైకల్యము ఏర్పడిన వారిపట్ల శ్రద్ధ వహిస్తానని, వారి నివాసానికి సమీపంలో ఉన్న ఏదైనా ప్రభుత్వ సంస్థ నుంచి పూర్తి చికిత్స తీసుకునేలా సూచనలు ఇస్తున్నానని మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ఈ కార్యక్రమంలో నేను ప్రతిజ్ఞ చేస్తున్నానని వినాయక్ నగర్ యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డా.వినోద్ అన్నారు. నా సొంత కుటుంబ సభ్యుల లాగా భావించి వారికి నేను ప్రేమతో చికిత్స చేయిస్తానని ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరి రక్షించేలా శ్రద్ధతో చికిత్స అందిస్తానని అయన అన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న ఈ విధంగా సమీప భవిష్యత్తులో కుష్టి వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ విజయనిర్మల,డా.సావిత్రి,సిహెచ్ఓ రాము, పీహెచ్ఎన్ జానకమ్మ, సూపర్వైజర్ కేజీయ,నిర్మల,తేజ రాణి,హెడ్ నర్స్ త్రిష,ఏఎన్ఎంలు వి.మంగ,అమృత,జగదాంబ,శ్రీదేవి,కవిత, ప్రేమలత,ఆశ వర్కర్లు సరిత,ఝాన్సీ,జ్యోతి,స్వరూప, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జై బాపు, జై బీమ్ జై సంవిదాన్ ర్యాలీ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జాతీయ ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వరుణ్ చౌదరి సూచనల మేరకు మహాత్మా గాంధీ జ్ఞాపకార్థం ఆయన వర్ధంతి సందర్భంగా, తెలంగాణ ఎన్ఎస్యుఐ తరపున కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ తీవ్ర అన్యాయం జరుగుతున్న తరుణంలో సామాజిక న్యాయం, రాజ్యాంగం చిరస్మరణీయమన్నారు.రాజ్యాంగంపై బిజెపి-ఆర్ఎస్ఎస్ల ముందరి దాడి డా. అంబేద్కర్ విలువలకు పెనుముప్పని ఆయన మనకు అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పాలక పాలనలో అణచివేయబడిన సమాజంలోని అట్టడుగు వర్గాలను ఉద్ధరించడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటించామన్నారు.దేశం ఇప్పుడు రెండు రకాల శక్తులతో కూడి ఉంది - రాజ్యాంగాన్ని వక్రీకరించి నాశనం చేయాలనుకునే వారు రాజ్యాంగాన్ని, మన దేశాన్ని, మన విలువలను మన ప్రజల భవిష్యత్తును రక్షించడానికి తమ ప్రాణాలను పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నమహాత్మా గాంధీ నాయకత్వంలో దేశ విముక్తి కోసం జరిగిన పోరాటంలో కాంగ్రెస్ పాల్గొన్నట్లే, మనం విజయం సాధించే వరకు పట్టు వదలలేదన్నారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కుటుంబం పోరాడుతుందన్నారు.మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం యొక్క బోధనలను మనము విశ్వసించడం భారతదేశానికి మా నిబద్ధతన్నారు.

# ఓ మహాత్మా మీరు మళ్లీ పుట్టాలి సబితా ఇంద్రారెడ్డి




బిమహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచిందని ఆయన విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్): మహేశ్వరం నియోజకవర్గం లోని సరూర్నగర్ డివిజన్ సీనియర్ నాయకులు లోకసాని కొండల్ రెడ్డి, ధర్పల్లి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించి ఇచ్చిన 420 హామీల వినతి పత్రాన్ని మహాత్మా గాంధీ విగ్రహానికి అందజేసిన లిమాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఓమహాత్మా మీరు మళ్ళీ పుట్టాలి ఎందుకు అంటే ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు(420) రోజులు గడుస్తున్నా 420 హామీలు ప్రజలకు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా సరిగ్గా నెరవేర్చలేదని ముఖ్యంగా అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని పరిపాలన పై ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టానుసారంగా పరిపాలిస్తున్నారని వారిచ్చిన 420 హామీలు ఇచ్చి మర్చిపోయారని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓ మహాత్మా మీరైనా ప్రభుత్వానికి సద్ది చెప్పి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేర్చాలని ఈ ప్రభుత్వానికి మీ ద్వారా విన్నవించుకుంటున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సుశీల రెడ్డి , మైనార్టీ అధ్యక్షులు ఇస్మాయిల్, మురుకుంట్ల అరవింద్,గౌని శ్రీనివాస్ గౌడ్ , నాగేష్, సాజిద్, రాజేష్ గౌడ్ , కొండా గిరి గౌడ్ ,సోషల్ మీడియా కన్వీనర్ వుత్తుపల్లి శ్రీనివాస్, రిషి ,సాదిక్ , జహీర్ , పుట్టం విజయ్ ,ప్రత్యుష్ , మధునాగుల మహేందర్ , గోవర్ధన్ రెడ్డి ,రాగం సునీల్ యాదవ్ ,కడారి.రాజు యాదవ్, ధర్పల్లి.మానస్,సాలమ్మ,రజాక్,సాజిద్,రాజశేఖర్, గుఫ్రాన్,భాగ్య లక్ష్మి, వసంత,సుధ,శృతి,జగదీష్ , రమేష్ గౌడ్,కిరణ్,యాదగిరి,ప్రశాంత్,ఏలాద్రి,కిషోర్,మురళి,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శివుపల్లి వరమ్మ ఆదర్శనీయురాలన్న దరువు అంజన్న

## వరమ్మ సంఘ సేవ మరువలేనిది -మోహన్ బైరాగి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామ నివాసి అయిన శివుపల్లి వరమ్మ, అకాల మరణం సమాజానికి తీరనిలోటని ప్రముఖ కవి గాయకులు ఓయూ జెఏసి నేత దరువు అంజన్న ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వరమ్మ సమాజానికి ఇద్దరు గొప్ప కొడుకులను అందించిన ఖ్యాతి ఆమెకే దక్కుతుందని శివపల్లి రాజేశం రాజకీయంగా సామాజికంగా ఎంతో సేవలందించిన వ్యక్తి అని ఆయన అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రస్తుతం సేవలు అందిస్తున్నారని అదేవిధంగా చిన్న కొడుకు శ్రీనివాస్ ప్రభుత్వ ఉద్యోగిగా తన వృత్తిలో ప్రావీణ్యత సాధిస్తూ సమాజానికి సేవలందిస్తున్నారని తెలియజేశారు. ప్రముఖ కవి మోహన్ బైరాగి సంతాపం వ్యక్తం చేస్తూ వరమ్మ చేసిన సంఘసేవ మరువలేనిదని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్రాంతి కళాబృందం రాష్ట్ర అధ్యక్షులు వెంకటాచారి, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ నాయకులు అనిపెద్ది వేణుగోపాల్, శ్రీరాముల వేణుగోపాల్, ప్రముఖ సంఘ సేవకులు చిలుకూరి వీరాచారి, రాళ్ల బండి నరసింహాచారి, సంఘ సేవకులు సిరిగిరి రంగారావు, పాములపర్తి వేణుగోపాల్, చింతల రాజేశ్వర్, చెల్లోజు రాజు, పాలోజు చారి, సిలివేరి సత్యనారాయణ, విశ్వనాధుల కిషన్, రేవోజు ప్రవీణ్, కాంబోజి నవీన్ కుమార్, దుంపేట రవీందర్, ఊదారపు కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు గద్దర్ జయంతికి ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ తుక్కుగూడ బస్టాండ్ చౌరస్తాలో...

ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):



గద్దర్ జయంతిని తేది: 31 జనవరి నాడు రాష్ట్ర పండుగగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో పనిచేస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే శ్రీ గద్దర్ పాటలతో సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ బస్టాండ్ చౌరస్తాలో గద్దర్ పాటలతో కళాబృందాలు అలరించనున్నారు. కావున ఈకార్యక్రమంలో గద్దర్ అభిమానులు, కళాకారులు, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పాల్గొనాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమ నిర్వహణకు జనసమూహం ఉండే అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసి తగిన అనుమతులు తీసుకొని గద్దరన్న స్మృతిలో రచించి, పాడిన పాటలతో, మన నియోజకవర్గంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం 9.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుంది.

# స్వాతంత్రోద్యమ అమరవీరులకు ఘన నివాళులు

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. 30/01/25





కామారెడ్డి జిల్లా కార్యాలయం లో దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఘన నివాళు లర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్సారథ్యంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# లక్షలాదిగా హైదరాబాద్ తరలి రండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి బోనకల్// మంద అశోక్





వేల గొంతులు- లక్షల డప్పుల మాదిగల మహా సంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చెయ్యాలి మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వేల గొంతుల లక్షల డబ్బుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహక సదస్సు తూటికుంట్ల గ్రామ మాదిగలు సన్నాహక సదస్సు నిర్వహించగా గ్రామ అధ్యక్షుడు కంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణక అమలు చేయించుట కొరకై ఫిబ్రవరి 7న జరుగుతున్న వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రిజర్వేషన్ వలన అన్ని రంగాలలో మాదిగలు, మాదిగ ఉప కులాలు తమ వాటా తామ పొందటానికి ఎస్సీ వర్గీకరణ బలోపేతం చేయాలని వారు అన్నారు.మంద కృష్ణ మాదిగను కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించటం చాలా సంతోషకరమని అందుకుగాను తూటికుంట్ల గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆనందం వ్యక్తం చేయటం జరిగిందని.ఎస్సీ వర్గీకరణ పై అనేక కమిషన్ల రిపోర్టు అనుకూలంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణకు అనుకూలంగా వచ్చిన సమాజంలో ఉండబడి అన్ని వర్గాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిన కొంతమంది రాజ్యాంగ ద్రోహులు వర్గీకరణ వ్యతిరేకిస్తున్నారని వర్గీకరణ వ్యతిరేకులకు వేల గొంతులతో లక్షల డప్పుల హైదరాబాద్ కేంద్రంగా చావు డప్పు కొడతామని అంతిమంగా ధర్మమే గెలుస్తుందని హైదరాబాద్ ఫిబ్రవరి 7న జరిగే సభకు తూటికుంట్ల గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొల్లి రాంబాబు, ఊటుకూరి గోపి, వంగూరి సతీష్ కుమార్, తుంగ బలరామ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల కిషోర్, కంచర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల చంటి, కంచర్ల నాగేశ్వరరావు మాదిగలు ఉద్యోగస్తులు విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సార్వత్రిక ఎన్నికల్లో బీపీ నాయక్ ప్రచారం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి బోనకల్ // మంద అశోక్**

– రోహిత్ చౌదరి నిబద్ధతగల నేత– దేశ రాజధాని అయిన ఢిల్లీ ఈరోజు యాచించే స్థితిలో ఉంది.ఢిల్లీకి పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలి.– నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ అబద్దాలు అందంగా చెప్పడంలో దిట్ట.– ఢిల్లీని గాడిలో పెట్టడం, అభివృద్ధి చేయడమే లక్ష్యం, ఇది రాహుల్ గాంధీ గ్యారెంటీ.– ఢిల్లీ ప్రజల ఆయుష సగటున 12 సంవత్సరాల తగ్గుతుంది.– ఢిల్లీ ప్రజలు ఆలోచించి ఓటు వేయండి: బీపీ నాయక్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి శ్రీ రోహిత్ చౌదరి నాంగులోయి నియోజకవర్గము నుండి పోటీ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. శ్రీ రోహిత్ చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ మద్దతుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్ గురువారం నిహాల్ విహార్ ప్రాంతంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఢిల్లీ నేడు యాచించే స్థాయికి దిగజారి పోవడం నిజంగా బాధాకరమని వ్యక్తపరిచారు. త్రాగడానికి స్వచ్ఛమైన నీరు లేక పొరుగు రాష్ట్రాల నుండి యాచిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతుందని ఆయన అన్నారు. ఢిల్లీ పట్టణానికి షీలా దీక్షిత్ సమయంలో అత్యంత ఆదరణ పేరు ప్రఖ్యాతలు వచ్చాయని తిరిగి ఢిల్లీ పునర్ వైభవాన్ని తీసుకురావడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఇది సరైన సమయమని కార్యకర్తలందరూ నిబద్ధతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావాలని పిలుపునిచ్చారు. మోసపూరిత వాగ్దానాలు చేయడంలో నరేంద్ర మోడీ, కేజ్రీవాలు కవల పిల్లల వలే పోటీ పడుతున్నారని, ప్రజా అవసరాలు, అభివృద్ధిని మరిచి బూటకపు వాగ్దానాలు ఇవ్వడంలో ముందున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ దేశానికి రాజధాని కాక ఒక ప్రత్యేకమైన రాష్ట్రంగా సరైన గుర్తింపు లేదని ఆయన ఆవేదనకు వెల్లడించారు. ఢిల్లీ ప్రజలు పెరిగిన కాలుష్యం కారణంగా సగటున 10 నుండి 12 సంవత్సరాల ఆయుష్ ను కోల్పోతున్నారని. కాలుష్యాన్ని నివారించడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలమయ్యాయని. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని ఇవ్వడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు గత దశాబ్ద కాలంగా ఏమీ జరగలేదని, కోటి ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోడీ, నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు అని కేజ్రీవాల్ తప్పుడు వాగ్దానాలతో నిరుద్యోగుల మనోభావాలతో ఆటలాడుతున్నారని, ఇలాంటివారిని తప్పకుండా ఓడించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ ఇద్దరూ రిజర్వేషన్లకు వ్యతిరేకమని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని నినాదానికి వ్యతిరేకమని, అట్టడుగున జీవిస్తున్న పేదలకు, మైనార్టీలకు, పీడిత వర్గాల ప్రజలకు వ్యతిరేకమని. నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ నిర్ణయాలు అంబానీ ఆదానీలు లాంటి ధనవంతులను ధనవంతులుగా చేయడమే, పేదలను అత్యంత పేదలుగా మార్చడమే వాళ్ళ ధ్యేయమని అన్నారు. శ్రీ రాహుల్ గాంధీ నిబద్ధతగల నాయకుడని చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే, కులగణన చేసి ప్రజల పట్ల అంకితభావాన్ని నిరూపించారని అన్నారు. నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ వారి కుర్చీలను కాపాడుకోవడం కోసమే రాజకీయాలు చేస్తున్నారని దుయపడ్డారు.ఢిల్లీ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని, కాంగ్రెస్ పార్టీకి మరల అవకాశాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. శ్రీ రోహిత్ చౌదరి ఒక నిబద్ధత గల నాయకుడని, నాంగులోయి ప్రజల బాధలు తెలిసిన వ్యక్తిగా, అనేక సమస్యలకు ఒకే ఒక్క జవాబుగా రోహిత్ చౌదరి ఉన్నారని. నాంగ్లోయి ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే, ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందాలంటే, మౌలిక సదుపాయాలు సక్రమంగా జరగాలంటే, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలంటే, పట్టణం అభివృద్ధి చెందాలంటే, మహిళలకు మేలు జరగాలంటే, ఉద్యోగాలు రావాలంటే రోహిత్ చౌదరి లాంటి వారు కచ్చితంగా గెలవాలి వారిని గెలిపించాలని రెండు చేతులు జోడించి అభ్యర్థించారు. రాష్ట్రాన్ని ద్వేషం పేరుతో, నాటకాల పేరుతో ధ్వంసం చేసేవారు ఒకవైపు అని, రాష్ట్రాన్ని పూర్వ వైభవం తీసుకురావాలని అభివృద్ధి చేయాలన్న కాంగ్రెస్ మరోవైపు అని. ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ వైపే నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):



మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు అలాగే క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల కార్యక్రమాలను అధికారులతో కలిసి పరిశీలించిన మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలుసబితా ఇంద్రారెడ్డి. సబితా ఇంద్రారెడ్డిమాట్లాడుతూ :– త్వరితగతిన పనులు పూర్తి చెయ్యాలని పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో..అధికారులు,బీఆర్ఎస్ పార్టీనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాల యేసు ఆలయ(చర్చ్)నిర్మాణ శంకుస్థాపనకు రావాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



ఖిల్లా వరంగల్ పడమర కోటలో రోమన్ క్యాథలిక్ చర్చ్ నూతన (చర్చ్)బాల యేసు మందిర నిర్మాణ భూమి పూజా,శంకుస్థాపన కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా రావాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్,డివిజన్ అధ్యక్షులు,నాయకులు,ఫాస్టర్,మరియు చర్చ్ కమిటీ సభ్యులు గురువారం వారి నివాసంలో కలిసి ఆహ్వానం అందించడం జరిగింది.

## ఎమ్మెల్యే సునీత రెడ్డి పై పిఎసిఎస్ చైర్మన్ విమర్శించడం హాస్యాస్పదం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 30:



మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని గోమారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అధికారం కోసం పార్టీలు మారే వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు ముందు కో–ఆపరేట్ బ్యాంకు కి సంబంధించిన రుణమాఫీలు ఎన్ని అయినాయి దానికి మీరు సమాధానం చెప్పండి అని అన్నారు.అందులో అర్హత ఉండి రాని వాళ్ళ పరిస్థితి ఏంది అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి కుంట లక్ష్మణ్ ,గంగిరెడ్డి నరసింహారెడ్డి,కుంట నాగేష్,కాముని నవీన్, శైలేందర్ గౌడ్, ఇక్కిరి శ్రీశైలం,మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘన నివాళి

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. 30/01/25

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ చేసిన పోరాటం మరువలేనిదని శాంతియుతంగా ఉద్యమాలు కొనసాగించి ప్రజలను ఐక్యం చేయడంలో గాంధీజీ ఎంతో కృషి చేశారని అన్నారు. కానీ నేటి బిజెపి పార్టీ అనుబంధ సంఘాలు ఆర్ ఆర్ ఎస్ గాంధీని చంపిన గాడ్సే ను దేవుడిల చిత్రీకరించాలని చూస్తున్నారని అది సిగ్గుమాలిన చర్య అని గాంధీజీని చంపిన గాడ్సేను సమర్థించడం అంటే భారతదేశ స్వతంత్ర పోరాటాన్ని, దేశ ప్రజలను అవమానించినట్టేనని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ ,సుభాష్ చంద్రబోస్ లాంటి ఎందరో వీరులు ప్రాణ త్యాగం చేస్తే ఆర్ఎస్ఎస్ చీఫ్ సావర్కర్ బ్రిటిష్ వాళ్లకు క్షమాభిక్ష అర్జీ పెట్టుకొని బ్రిటిష్ వారికి అనుకూలంగా మారడని అన్నారు. గాంధీజీ పై బిజెపి ఆర్ఎస్ఎస్ చేస్తున్న విష ప్రచారాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు , మోతీరం నాయక్ జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## షీ టీం ను పటిష్టా పరిచి ఆకతాయిల ఆగడాలకు చెక్ పెడతాం. జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)




గురు రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్ జిల్లా షీ టీం సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ...మెదక్ జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు, భరోసా కల్పిస్తున్నామని మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, షీ టీం ఆవశ్యకతను తెలియపరచే క్యూ ఆర్ కోడ్ పోస్టర్ల ఉపయోగం మొదలగు విషయాలపై సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది, ఆకతాయిలు వలన బాలికలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 8712657963, 6303923823 నంబరుకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదును అందుకున్న వెంటనే మెదక్ జిల్లా షీ టీం పోలీసులు బృందం బాధిత బాలిక లేదా మహిళలకు అండగా నిలుస్తారని ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి, అలాగే షీటీమ్ కంప్లైంట్ %ూ=% కోడ్ %ట్ట్రజూం://నతీ.ంజూశీశ్రీఅఎవ.స్త్రశీజ.ఱఅ% ప్రతి ఒక్క బాలిక, మహిళలకి తెలిసి ఉండాలని మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రావాలని, మహిళలు వర్క్ ప్లేస్ వేధింపుల నుండి బయటపడాలని అన్నారు. షీ టీమ్స్ మహిళల మరియు బాలబాలికల విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి షీ టీం బృందం చేరుకుని గుర్తించిన ప్రదేశంలో నిఘా ఉంచడం జరుగుతుందని అన్నారు. షీ టీమ్స్ ఇచ్చే ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

## హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల వేల గొంతుల సభ విజయవంతం చెయ్యాలి

3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):




హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు,వేల గొంతుల కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొనే భారీ సభకు దళిత సోదరులు,బడుగు,బలహీన వర్గాలు,కర్షకులు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదు రాజధానిలో మాదిగ డప్పు మోగించాలని ఇచ్చిన పిలుపుకు స్పందించి, పైడిపల్లి 3వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఫిబ్రవరి 7వ తారీకు సమావేశానికి రావలసినదిగా ఆహ్వానిస్తూ ప్రచారం నిర్వహించిన సమాచార హక్కు చట్టం వరంగల్ జిల్లా కన్వీనర్,3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్ డప్పు కొడుతూ.. ప్రచారం చేశారు.ఆగస్టు 1 నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రాల వారిగా ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని తెలిపిన మరు క్షణమే మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా మన రాష్ట్రంలోనే వర్గీకరణ చేపడతామని చెప్పి వాయిదా వేయడం వలన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి లక్ష డబ్బులు వేల గొంతుకల కార్యక్రమం తీసుకువచ్చారు.దీనికి మద్దతుగా నేడు(గురువారం)వరంగల్ పట్టణ చౌరస్తాలో డప్పు దరువు అనే కార్యక్రమము వరంగల్ జిల్లా మండల పరిధిలోని అన్ని డివిజన్లు,గ్రామాల ప్రజలు లక్ష డప్పులు వేల గొంతుకులకు మద్దతుగా రావలసినదిగా ఆహ్వానిస్తున్నాము షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## నూతనంగా ఎన్నికైన ఏఎంసీ చైర్మకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి బోనకల్//మంద అశోక్

మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన బండారు ను అభినందిస్తున్న కాంగ్రెస్ నాయకులు మధిర ఏఎంసీ చైర్మన్ గా ఎందుకైనా ఎర్రుపాలెం మండలం రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహారావు ను వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించిన నాయకులు, ఈ కార్యక్రమంలో కర్నాటి సుధాకర్ రెడ్డి మేకల రమేష్ గారు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి బొబ్బిళ్ళ పాటి కిష్టోపరు ఊసుపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 30)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా కో కన్వీనర్ పొడి శెట్టి గణేష్ లు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి డిక్లరేషన్ల పేరుతో ప్రకటించిన 6 గ్యారంటీలను 420 హామీలను సంవత్సరం తిరిగేలోపు అమలు చేస్తామని అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ 420 రోజులు గడుస్తున్న విద్యార్థులకు నిరుద్యోగులకు సబ్బండ వర్గాలకు ఇచ్చిన గ్యారంటీలను ప్రకటించిన హామీలను అమలు చేయకుండా విస్మరించిన కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ శాయంపేట మండల కేంద్రంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహా నికి నివాళులర్పించి అనంతరం వినతి పత్రం అందజేసి నకిలీ గాంధీలైన రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ లకు గాడ్సే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా బుద్ధి ప్రసాదించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది అని తెలిపారు పత్తిపాక గ్రామ అధ్యక్షులు పసుల ప్రవీణ్ కుమార్ మండల నాయకులు కుతాటి రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ డైనంపెల్లి సుమన్, బిఆర్ఎస్వి నాయకులు అరికెళ్ల వెంకట్ తదితరులు ఉన్నారు.

# గీత కార్మికులకు బడ్జెట్లో సముచిత స్థానం కల్పించాలి....

తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్,(జనవరి30) సూర్యాపేట:



గీత కార్మికులకు ప్రవేశపెట్టే బడ్జెట్లో సముచిత స్థానం కల్పించాలని గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ గురువారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవనంలో గీత పని వారల సంఘం నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. బొమ్మగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కీర్తిశేషులు మాజీ ఎం.పీ.కామ్రేడ్ ధర్మభిక్షం 1957లో సంఘాన్ని స్థాపించి 68 సంవత్సరాలు అయిందని, ఆనాటి నుండి నేటి వరకు గీత కార్మికులకు పెన్షన్లు, వనం పెంపకానికి జీ.వో.560 ప్రకారం సొసైటీల నిర్మాణానికి, తదితర సమస్యలపై నిరంతర పోరాటాలు ద్వారా సాధించుకున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత వృత్తిని ప్రోత్సహించడానికి 1000 కోట్ల బడ్జెట్ను కేటాయించి గీత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా వైద్యం విద్య సౌకర్యాలు వారి కుటుంబాలను కల్పించాలని అన్నారు. ప్రస్తుతం ఎక్స్గ్రేషియో 5 లక్షల నుండి 10 లక్షలు ఇవ్వాలని వనం పెంపకం గురించి ప్రతి సొసైటీకి ప్రభుత్వం భూమి పది ఎకరాలు కేటాయించాలని వృద్ధాప్య పెన్షన్, వృత్తి పెన్షన్ రూ 5000 రూపాయలు ఇవ్వాలని పెండింగ్ ఎక్స్గ్రేషియో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. గీతా వృత్తిని గుర్తించి యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని, సొసైటీ సభ్యులను గుర్తింపు కార్డులు ప్రభుత్వం జారీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేగటి లింగయ్య, కొండ కోటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి తోట్ల ప్రభాకర్ బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, అనంతుల చిన్న జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఇళ్ళను కూల్చి వేసిన బాధితుల విషయం లో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని న్యాయం చేయాలి

దళిత సంఘాలు (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి):నాగార్జున సాగర్ నియోజక వర్గం:జనవరి:30



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల కేంద్రము లో గత 40 సంవత్సరాల నుండి నివాసముంటున్న దళితుల ఇళ్ళను రెవిన్యూ మరియు పోలీసు యంత్రాంగం ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసిన ఇళ్ళను నేలమట్టం చేసిన విషయం పై నేడు దళిత సంఘాలు మరియు స్థానిక ఎమ్మార్వో ఆధ్వర్యంలో స్థలం పరిశీలన కోసం సందర్శించటం జరిగింది. నష్టపోయిన బాధితులకు స్థలం మరియు ఇందిరమ్మ ఇళ్ళనులి తక్షణమే కేటాయిస్తాని తహశీల్దార్ వారికి హామీ ఇచ్చారు.తదనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఇళ్ళను కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం తో పాటు ఇంటి నిర్మాణం ఖర్చు మరియు ధ్వంసం అయిన సామాగ్రి కి ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తహశీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జయ్ వీర్ రెడ్డి కూడా ఈవిషయంలో జోక్యం చేసుకుని నిరుపేద లైన దళిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బొజ్జ పుల్లయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , వ్య.కా.స జిల్లా నాయకులు కందుకూరి కోటేష్ చిన్న శేఖర్ , వెంకటయ్య , శేఖర్ , కిరణ్ కుమార్ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణరాష్ట్ర ఎస్సీసెల్ కన్వీనర్ నందిగామ నరసింహకి సన్మానం

విజయ్ గార్డెన్స్,జయసింగ్ థామస్%-%శ్రీ చైతన్య మహిళ మండలి అనాధాశ్రమం ఆధ్వర్యంలో ఘన సన్మానం. ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామానికి చెందిన నందిగామ నరసింహ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్గా నియమితులయ్యారు.ఈ ఈ సందర్భంగా శ్రీ చైతన్య మహిళ మండలి అనాధాశ్రమం మేనేజ్మెంట్,విజయ్ గార్డెన్స్,జయసింగ్ థామస్ సమక్షంలో,ఘన సన్మానం జరిపారు.అనంతరం జయసింగ్ థామస్ మాట్లాడుతూ నరసింహ సామాన్య వ్యక్తిగా ప్రయాణం మొదలై,గ్రామస్థాయి కార్యకర్త నుంచి ఈరోజు రాష్ట్రస్థాయికి ఎదిగాడని మరొకసారి ధన్యవాదాలు తెలియజేశాడు.పార్టీ కార్యకర్తగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో బాధ్యతలు చేపట్టి,చివరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ స్థాయికి ఎదగడం,కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమైందని పేర్కొన్నారు.సామాజిక సేవలో నరసింహ స్వతహాగా సహాయసభావం కలిగిన వ్యక్తి,ఎవరైనా తన దగ్గరకు వచ్చి సమస్యలు,ఇబ్బందులు ఉన్నాయంటే వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు నిత్యం సిద్ధంగా ఉంటారని అని తెలియజేశారు.నరసింహ ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలి.ఈ సందర్భంగా నందిగామ నరసింహ మాట్లాడుతూ%-%ఈరోజు ఈ స్థాయికి చేరుకోవడంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం,ముఖ్యంగా నా ఎస్సీ బంధుమిత్రుల అభివృద్ధి కోసం నా వంతు సేవ అందిస్తాను. నన్ను ఆదరించిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాను.ఈ కార్యక్రమంలో ఆశ్రమంలో ఉన్న ప్రజలు,కోళ్లపడకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల మాణిక్యం పలువురు రాజకీయ నాయకులు, సామాజిక ప్రముఖులు,సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి



## ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలో కాంగ్రెస్ ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు , రేషన్ కార్డులు, రైతు భరోసా మరియు రైతు ఆత్మీయ భరోసా పథకాల లబ్దిదారుల జాబితాలు విడుదల చేయడం జరిగింది. అయితే అందులో చాలా వరకు నిజమైన అర్హుల పేర్లు లేకపోవడంతో రాయికల్ మండల మూటపెల్లి గ్రామానికి చెందిన మండల బి ఆర్ స్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు కంటె గంగారం ఆధ్వర్యంలో కొందరు అర్హులైన గ్రామస్తులు రాయికల్ ఎంపీడీవో కార్యలయం ముందు నిరసన వ్యక్తం చేసి గ్రామంలోని కాంగ్రెస్ వారికే ఎక్కువ శాతం లబ్ధిదారుల జాబితాలో పేర్లు ఉన్నాయి అలా కాకుండా,నిజమైన అర్హులైన వారిని అందరిని గుర్తించి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయలని మరియు మండలంలోని మిగితా గ్రామాలలో నిజమైన అర్హులకే పథకాలు అందేలా చూడలని మండల ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి మండల బి ఆర్ స్ పార్టీ పక్షాన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ ,ప్రధాన కార్యాదర్శి రత్నాకర్ రావు,నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు,మండల మైనార్టీ అధ్యక్షుడు చాంద్ బాషా,నాయకులు కోల కుమార్,బట్టు నిశాంత్, అరుణ్,అడిగేపి గంగారాం,శ్రీనివాస్,కునరపు మల్లేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండలానికి నూతన ఎంపిడిఓ గా సోమలింగం

సన్మానించిన మండల నాయకులు ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన ఎంపిడిఓ కార్యాలయం లో ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపిడిఓ సోమలింగం ని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల నాయకులు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ సోమలింగం చౌడాపూర్ మండలం అభివృద్ధికి సహకరిస్తూ చౌడాపూర్ మండల కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్ఓ ప్రభులు,నవాపేట్ ఎంపిడిఓ జయరాం నాయక్,కలకచర్ల ఎంపిడిఓ రామకృష్ణ,దోమ ఎంపిడిఓ మహేష్ బాబు,సుపరిండెంట్ రమేష్,మండల ఉప తహసిల్దారు వెంకట చారి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,ఎఎంసి వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బి శ్రీనివాసులు,బిఆర్ఎస్ యువనాయకులు మఠం రాజశేఖర్,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,నర్సింహా నాయక్,మాసాయ్య,శ్రీకాంత్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,బీజేపీ పార్టీ నాయకులు,మండల గ్రామ పంచాయితీ కార్యదర్శిలు,తదితరులు పాల్గొన్నారు.





# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలబ్ధిదారులకు పనిముట్ల వితరణ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అలాగే రాయికల్ పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ఈరోజు విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు పనిముట్లను వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ అధ్యక్షులు ధర్మపురి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా వృత్తి నైపుణ్యం గల ఎందరో నిరుపేదలకు ఇట్టి పథకం చేయూతనిస్తుందని అలాగే కేంద్ర ప్రభుత్వంని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను అలాగే విశ్వకర్మ యోజన పథకం ద్వారా రాయికల్ పట్టణ మరియు మండల వ్యాప్తంగా దాదాపు 500 మంది లబ్ధిదారులుగా సుమారుగా ఎంపిక కావడం జరిగింది వారందరికీ ఈ పనిముట్లను వితరణ చేయడం జరుగుతుంది ఇంకా మునుముందు కూడా ఇట్టి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని వృత్తులను కాపాడే విధంగా అందరికీ చేయూతనిచ్చేటువంటి గొప్ప పథకం ఈ యొక్క విశ్వకర్మ యోజన పథకముని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు అదే విధంగా బూత్ అధ్యక్షులు అందే శంకర్ అలాగే సబ్ పోస్టు మాస్టర్ రాజు అలాగే పోస్ట్ మ్యాన్ మధు,ఉమామహేష్, గంగాధర్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పనిముట్లను వితరణ చేయడం జరిగింది.

# ఈదమ్మ తల్లి దేవత ఊరేగింపు మహోత్సవం

రెండవ రోజు భక్తులతో ఈదమ్మ తల్లి దేవత ఆలయ ప్రాంగణం భక్తుల సందడి

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జనవరి 30:-



కొల్లాపూర్ పట్టణ శివారులో వ్యవసాయ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి రూ, కోటి వ్యయంతో పునః నిర్మించిన ఈదమ్మ తల్లీ ఆలయం లో దేవత ప్రాణ ప్రతిష్ట కార్యక్రమము మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. మహాబలిపురం లో పవిత్రమైన కృష్ణ శిలతో తయారు చేయించిన ఈదమ్మ తల్లి దేవత విగ్రహాన్ని పట్టణంలోని మాధవస్వామి దేవాలయం లో మూడు రోజుల క్రితం బాధ్రపరిచారు. అక్కడి నుంచి ట్రాక్టర్ పై దేవత విగ్రహాన్ని కొల్లాపూర్ పట్టణ వీధులలో శివ స్వాముల నేతృత్వంలో ఏక రూప వస్త్రాలు ధరించి ఊరేగింపుగా బయలుదేరారు. ఈ ఊరేగింపులో పంచే కట్టులో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, విజయమ్మ దంపతులు పాల్గొన్నారు. నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు మరియు బీజేపీ కార్యకర్తలు ఈ ఊరేగింపు మహోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. మహిళలు పట్టణం నుంచి ఈదమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చారు. బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా ఊ రేగింపుకు అగ్రభాగాన మంగళ వాయిద్యాలు, బైండ్లోల జమిడికల మోతలతో, పోతురాజుల విన్యాసాలతో, కళాకారుల కళా నృత్యంతో, తప్పెడ వాయిద్యాలతో, మార్మోగిపోయింది. శ్రీశైలం దేవాలయం నుండి మరియు ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్ర నుంచి వచ్చిన ఐదుగురు వేదపండితుల ఆధ్వర్యంలో దేవత ఆలయం ఆవరణలో హోమం లో బీరం దంపతులు, మహిళలు సైతం పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఉండి నడిపిస్తున్న ఆలయ ఉత్సవ కమటీ సభ్యులు రెండవ రోజు విజయవంతంగా ఉత్సవాలను పూర్తి చేయడం జరిగింది. ఈ ఉత్సవాల కు చుట్టూ పక్క గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు, అభిమానులు తరలిరావడం తో ఆలయ ప్రాంగణం సందడి గా మారింది.

# సింగరేణి భవన్ లో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలన్న సీఎండీ ఎన్.బలరామ్ ప్రజా గొంతుక న్యూస్ జనవరి 30/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(సింగరేణి భవన్, )దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించిన మహనీయులందరి త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని, వారు కలలు గన్న అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యాల సాధనకు పునరంకితం కావాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా7 గురువారం సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు విభిన్న పంథాలో పోరాటాలను కొనసాగించి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించేందుకు కృషి చేశారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవించడం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన యోధులందరినీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్, పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) .ఎం.సుభానీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం లలిత్ కుమార్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# హీరో డెస్టిని 125 వాహనాన్ని ప్రారంభించిన చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్






చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో హైటెక్ మోటార్ షోరూమ్ లో నూతనంగా వెలువడిన హీరో డెస్టిని 125 స్కూటర్ ను చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ చేతుల మీదుగా గురువారం ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.అనంతరం షోరూం యజమాని బొంగు రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న స్కూటర్ రంగంలో మా వద్ద సరికొత్త హంగులతో వాహనదారులు అనుకున్న అన్ని రకాల నైపుణ్యాలతో స్కూటర్లు అన్ని రంగాల్లో ఇప్పటిదాకా అగ్రగామిగా అన్ని మోడల్స్ దీటుగా హీరో డెస్టీని 125 అందుబాటులో ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదర నరసింహ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ గుండె గోని లింగస్వామి గౌడ్, ఉష్కాగుల శ్రీనివాస్ చెరుకు సత్యనారాయణ,షోరూమ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీకి అండగా యువశక్తి ఫౌండేషన్

మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన మల్లేష్ వికారాబాద్ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటయ్య

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చెందిన స్రవంతి పాలమూరు జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది.రక్తకణాలు పడిపోవడంతో డాక్టర్స్ వెంటనే బ్లడ్ ఎక్కించాలి అనడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకు లలో దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుంబ వికారాబాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటయ్య సమాచారం మేరకు పాలమూరు జిల్లా యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారు.మానవత్వంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు కాగితాల మధు ఫౌండేషన్ మెంబెర్ చంద్రశేఖర్ తో రక్తదానం చేసి స్రవంతి ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది.కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం.కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ చంద్రశేఖర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు,చంద్రశేఖర్ ,నరేష్ కుమార్,శివ, మోహన్ కుమార్, పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా నందికొండను అభివృద్ధి చేస్తాం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నాగార్జున సాగర్ నియోజక వర్గం: జనవరి :30




ప్రజలకు జవాబుదారీగా బాధ్యతలు నిర్వర్తించి,సంతృప్తితో కొందరు కౌన్సిల్ సభ్యులు,అసంతృప్తితో మరి కొందరు వీడ్కోలు సన్మాన కార్యక్రమం,నందికొండ మున్సిపల్ పాలకమండలి పదవి కాలం ముగియడంతో బుధవారం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అధ్యక్షతన వీడ్కోలు ఆత్మీయ సన్మాన సమావేశాన్ని నిర్వహించారు.ఈ వీడ్కోలు ఆత్మీయ సభకు ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రజలకు తమ వంతు సేవలు అందించిన కౌన్సిలర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నందికొండ మున్సిపాలిటీకి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.మున్సిపాలిటీకి ఎన్.ఆర్.జి.ఐ ఫండ్స్ వచ్చే అవకాశం లేనందున ముఖ్యమంత్రితో చర్చించి దాన్ని వచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేద్దామని అన్నారు.మా నాన్న జానారెడ్డి సాగర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు.నాగార్జున సాగర్ లో విద్యుత్ సమస్య లేకుండా నలభై సంవత్సరాలుగా అనేక సేవలు అందించారు,నన్ను నాగార్జునసాగర్ లో అత్యధిక మెజార్టీ తో గెలిపించినందుకు సాగర్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అందుకు తగిన విధంగా నేను సాగర్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.అనంతరం కౌన్సిలర్లకు సాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు,ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రజలకు తమ వంతు సేవలు అందించమని,వారికి సహాయ సహకారాలు అందించిన అధికారులకు,నాయకులకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరుమకొండ అన్నపూర్ణ,తిరుమల కొండ మోహన్ రావు, ఆదాసు నాగమణి,మంగుతా నాయక్,నాగ శిరీష,రఘువీర్,రమేజి,నిమ్మల ఇందిరా,ఇర్ల రామకృష్ణ,ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, హాలియా వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి,పగడాల నాగరాజు,రామకృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది,తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు

# మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా అయన విగ్రహానికి నివాళులు

కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు ప్రజాగొంతుక,చౌడాపూర్:



మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం రోజున చౌడాపూర్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించిన చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశాన్నంతటినీ ఏకదాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారు. దేశంపై చెరగని ముద్ర వేశారు. జాతిపిత అయ్యారు. అలాంటి మహాత్ముడు 1948 జనవరి 30న అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. ఆ రోజు సాయంత్రం ఢిల్లీలో బిర్లా నివాసం వద్ద ప్రార్థనా మందిరానికి వెళ్తుండగా ఆయణ్ని నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు. విశ్వాన్ని ప్రభావితం చేసిన ఓ మహా ప్రాణం.. 'హే రామ్' అంటూ అలా అనంత వాయువుల్లో కలిసిపోయింది.ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి,ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేశారు. మహోన్నత వ్యక్తిగా అవతరించారు.గాంధీజీ చూపిన సత్యం,అహింసా మార్గాలు భావితరాలకు బంగారు బాటగా నిలిచాయి.సత్యం,అహింస అనే ఆయధాలతో గాంధీజీ ప్రపంచానికి కొత్త దారి చూపి మహాత్ములయ్యారు. అందుకే ప్రపంచ దేశాలకు గాంధీయిజం ఇప్పుడొక పాఠమైంది.ప్రపంచదేశాలకే అనుసరణీయమైన గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. భారతీయులుగా.. గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలను ఆచరించినప్పుడే, ఆశయాలను నెరవేర్చినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమలో ఎఎంసి వైస్ ఛైర్మన్ రామోహన్ శర్మ,పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల ఉప అధ్యక్షులు నరసింహ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ ఉమాపతి రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,శశిధర్,సత్య కుమార్, వెంకట్,రాజేందర్ రెడ్డి,నిల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించాలి..బాగా చదవాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (పాపన్నపేట,జనవరి30)



ఉపాధ్యాయ,పట్టభద్రుల శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియమ నిబంధనలు పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచించారు.గురువారం పాపన్నపేట తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో తో మాట్లాడారు.ఈఎన్నికల్లో విధుల నిర్వహణ,సంబంధిత పత్రాల తీరును తహశీల్దార్ సతీష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.ఈనియామవళిని పాటించేలా పాలన యంత్రాంగం తగు చర్యలు చేపట్టాలని ఎమ్మార్వో కు సూచించారు.ఆనంతరం పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించారు.నీటి నల్లాలను,పాఠశాల లోని రెండు పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని,పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సహకారంతో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

# సత్యం, అహింస గాంధీ ఆయుధాలు

మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్)సత్యం,



అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను అంటూ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ మాట్లాడుతూ..... అహింస అనే ఆయుధంతో సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దాస్యశృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కలిగించిన మహెూన్నతుడు మహాత్మాగాంధీ అని ఆయన కొనియాడారు. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరని తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారని భారతదేశంపై చెరగని ముద్ర వేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం అని వర్ధంతి సందర్భంగా కావలి దశరథ పిలుపునిచ్చారు

# దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం : జనవరి :30



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల కేంద్రము లో గత 40 సంవత్సరాల నుండి నివాసముంటున్న దళితుల ఇళ్ళను కూల్చి వేసిన విషయం పై ఈరోజు దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరంకేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ తక్షణమే బాధితుల కుటుంబాలకు ఇంటి నిర్మాణం ,ధ్వంసం అయిన వస్తు సామాగ్రి ఖర్చుకు సంబంధించి ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బొజ్జ పుల్లయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , చిన్న శేఖర్ , శివ , వెంకటయ్య , కిరణ్ కుమార్ , వెంకటేశ్వర్లు మరియు బాధిత కుటుంబ సభ్యులులి పాల్గొన్నారు

# మండల అభివృద్ధికి కృషి ఇంచార్జ్ఎంపీడీవో నరేందర్ రెడ్డి

మహమ్మదాబాద్ జనవరి 30 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల ప్రజలు, అధికారులు, నాయకులు అందరూ సహకరిస్తే మహమ్మదాబాద్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని మహమ్మదాబాద్ మండల ఇన్చార్జి ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మహమ్మదాబాద్ మండల ఇంచార్జ్ ఎంపీడీవోగా నరేందర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. ఉమ్మడి గండీడ్ మండల ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు నూతనంగా ఏర్పడిన మహమ్మదాబాద్ మండలానికి ఇంచార్జ్ ఎంపీడీవోగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారంబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సమన్వయంతో మహమ్మదాబాద్ మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని మండల ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా








తల్లి జన్మనిస్తుంది. హెల్మెంట్ పునర్జన్మనిస్తుంది: భద్రాచలం ఆర్టీవోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో రవాణా శాఖ భద్రాచలం యూనిట్ లో భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య 2025 జాతీయ భద్రత మాసోత్సవాలులి లో భాగంగా సడక్ సురక్ష అభియాన్ – జాగ్రత్తపై ప్రజలకు.యువతకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య రోడ్డు మీద ప్రయాణిస్తున్న పాదచారులకు.వాహనదారులకు తగు సూచనలు సలహాలు అందించారు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలను పాటించాలని తోటి వారికి ఎటువంటి ఇబ్బందీ కలిగించకుండా ప్రయాణం చేయాలని.టు వీలర్ బైక్ మీద ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. అలాగే కారులో ప్రయాణించి డ్రైవర్ లు సీటు బెల్ట్ తప్పక ధరించాలని వివరించారు. 18సంవత్సరాలు దాటని (మైనర్లు)పిల్లలకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వరాదని అలా ఇచ్చి ప్రోత్సహించిన వారు శిక్షార్హులవుతారని మనమే కాకుండా మన తోటి ప్రయాణికులను కూడా గమనిస్తూ ప్రయాణం చేయడం మన బాధ్యతనీ తెలియపరిచారు.

# దుండిగల్ గండి మైసమ్మ నూతన కమీషనర్ గా వెంకటేశ్వర నాయక్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ మున్సిపల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్. గతంలో భూదాన్ పోచంపల్లి కార్యాలయం నుంచి బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు దుండిగల్ మున్సిపాలిటీలో విధులు నిర్వహించిన కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు జిహెచ్ఎంసి కి బదిలీ అయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాలవాతో సన్మానించి బాధ్యతలు అప్పగించిన మాజీ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు.




# బీసీ సంక్షేమ సంఘము కాలమని.

## కరుణాకర్ చేతుల మీదుగా ఆవిష్కరణ.

ప్రజా గొంతుక న్యూస్ కామారెడ్డి ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో బీసీ నాయకులు తోట కరుణాకర్ చేతుల మీదుగా కాలమని ఆవిష్కరణ చేయడం జరిగింది కరుణాకర్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంది త్వరలో జరగబోయే బీసీ జయవేర్ కి అందరూ హాజరు కావాలని కోరుచున్నాను ఐక్యత వర్ధిల్లాలి జై బీసీ జై జై బీసీ బీసీలందరూ రాజ్యం సాధించుకొని ఓటు మనది సీటు మనదని తెలిపారు బిస్లందరూ ఐటి మతంతో ఉండి మన రాజ్యాన్ని మనం సాధించుకుందాం ఓటు మనదే అవుతుంది సీ టు ఇంకొకడు అవుతుంది మనమందరం ఎంత మంది బీసీ లం మన హక్కులను సాధించుకోలేకపోతున్నాం రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ తప్పకుండా ప్రభుత్వం ప్రకటించాలి

## ఇచ్చిన హామీలు అమలు చేయడంలో

# రేవంత్ రెడ్డి సర్కార్ విఫలం

ప్రజాగొంతుక,చౌడాపూర్:420 రోజులైనా ఇచ్చిన 420 హామీలను అమలు చేయకపోవడం శోచనీయం అని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అన్నారు.గురువారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి 420 హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మఠం రాజశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఏ ఒక్క హామీని కూడా సంపూర్తిగా అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.రైతు రుణమాఫీ,రైతుబంధు, లాంటి రైతు పథకాలతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలను అలాగే రైతు కూలీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మఠంరాజశేఖర్,శ్రీకాంత్‌రెడ్డి,మెగ్య నాయక్,కృష్ణయ్య,మందిపల్‌కుండలికృష్ణయ్య,పెంటయ్య,షెవ్వరమేష్,బాలయ్య,మాసయ్య,సుధీర్,దాస్‌గౌస్,సునీల్,బాలయ్య,సత్తయ్య,మల్లయ్య,,కృష్ణయ్య,కోట నాయక్, బబ్లు నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.





# గాంధీ చూపిన బాటలో నడుద్దాం

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 30 (ప్రజాగొంతుక): అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందగలం అనే మార్గం చూపిన మహనీయుడు బాపూజీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మాక్తా మహబూబ్ పేట్ లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి మియాపూర్ డివిజన్ నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, నాగుల్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి,శివరాం, వినోద్ యాదవ్, సురేష్ ముదిరాజ్, మాన్యం, రాము, శివారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుడికి పరామర్శ....

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ ఉపాధ్యక్షుడు గంధ మల్ల కిష్టయ్య తల్లి గంధమల్ల ఎల్లమ్మ అనారోగ్యముతో మృతిచెందగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, సామాజికవేత్త జిల్లా సందీప్ వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి 50 కేజీల బియ్యం అందజేశారు.మృతురాలి కుటుంబ సభ్యులు జిల్లా సందీప్ కి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మ చారి, ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్, సీనియర్ నాయకులు అల్వాల రమేష్, కొండ హరికృష్ణ, యూత్ ఉపాధ్యక్షులు పోచంపల్లి నాగరాజు, గంధ మల్ల జంపయ్య, దాచేపల్లి రాజయ్య, కూరాకుల రవి, కర్రీ రవికుమార్, అఖిల్ మాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# మహాత్మా గాంధీ జీవితం అందరికీ ఆదర్శం...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలందేశ జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ దేశానికి ఆదర్శమని అన్నారు.శాంతి, అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. దేశంలో అన్ని కులాలు, మతాల వారు కలిసి మెలిసి ఉండాలని సంకల్పించిన గొప్ప మానవతావాది గాంధీజీ అని, అలాంటి గొప్ప నాయకుని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, జిల్లా సందీప్, కోడూరి మహాత్మాచారి, అముదాల మల్లారెడ్డి, బాలకిషన్ గౌడ్, నారాయణరెడ్డి, దాచపల్లి నర్సింగరావు, గణపురం నగేష్, అక్కిరెడ్డి శ్రీధర్, నల్ల మహేందర్, దాచేపల్లి రాజయ్య, దేవరకొండ రమేష్, బోడ పట్ల ఐలయ్య, అంబాల ఆగయ్య గౌడ్, బుచ్చిబాబు, రామకృష్ణ, మోహన్ రెడ్డి, పస్తం పోశయ్య, చింతల కర్ణాకర్, అఖిల్ మాల, కర్రె నరేష్ హరికృష్ణ, కనకరాజు, శ్రీపతి అనిల్, నీల కృష్ణవేణి, బుర్ర బాలమణి, తదితరులు పాల్గొన్నారు.